# డ్రగ్స్ రహిత సమాజానికి యువత నడుం బిగించాలి -డి.ఎస్.పి.ఎన్ చంద్రబాను.






తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 16.
ఇల్లందు లో జిల్లా ఎస్ పి.రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశానుసారం, డిఎస్పి ఇల్లందు చంద్రభాను ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులు యువకులతో డ్రగ్స్ నిర్మూలన పట్ల అవగాహన ర్యాలీ నిర్వహించటం జరిగింది ... స్థానిక గోవింద్ సెంటర్ నుండి జగదాంబ సెంటర్ వరకు మత్తు పదార్థాల నిర్మూలన పై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో జగదాంబ సెంటర్ వద్ద డీఎస్పీ గారు మాట్లాడుతూ భవిష్యత్ తరాలను ఈ మత్తు మహమ్మారి నుండి రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని మీ అందరి సహకారంతో యెల్లందు ను మత్తు పదార్థాల రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుతామని ... ఆరోగ్య కరమైన యెల్లందు ను ఏర్పాటు చేయటానికి మీ సహకారం కావాలని ప్రజలని కోరారు.
ఈ కార్యక్రమంలో పురప్రముకులు ,సీఐ లు బతుల సత్యానారయణ, రవీందర్ మరియు డివిజన్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# జూబ్లిహిల్స్ ప్రచారంలో దూసుకెళ్తున్న వనపర్తి బి.ఆర్.ఎస్ శ్రేణులు.






తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 16 బి.ఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి.సునీతను గెలిపించాలని గౌరవ నిరంజన్ రెడ్డి గారి నాయకత్వములో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ ఆధ్వర్యములో రహ్మత్ నగర్ డివిజన్లో విస్తృత ప్రచారం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో నందిమల్ల అశోక్, భీమన్న, నరసింహ, జోహేబ్ హుస్సేన్, సునీల్ వాల్మీకి, చిట్యాల రాము, రాధాకృష్ణ, వెంకటేష్, పాతపల్లి గోవిందు, రాకేష్, తరుణ్, విశాల్, తదితరులు పాల్గొన్నారు

## భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పుట్టినరోజు వ్యాసరచన పోటీలు లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో



తొలి సమయం తొర్రూరు అక్టోబర్ 16 ఈరోజు భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పుట్టినరోజు సందర్భంగా కుమ్మరి కుంట్ల జెడ్ పి హెచ్ ఎస్ నందు వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు ప్రథమ బహుమతి బి అక్షయ ద్వితీయ బహుమతి రుత్విక్ మాన్ తృతీయ బహుమతి సౌందర్య లకు జ్ఞాపికలు అందించడం జరిగింది.
కుమ్మరి కుంట్ల జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల నందు విద్యార్థులు బయట గ్రౌండ్లో కూర్చోవడానికి రెండు టార్పాలిన్లు అందజేయడం జరిగింది అలాగే అంతర్జాతీయ గ్రామీణ మహిళల దినోత్సవం సందర్భంగా దంతాలపల్లి లోని శ్రామిక మహిళలకు చీరలను అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# 17 న మధ్యాహ్న భోజన పెండింగ్ బిల్లుల కోసం మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద జరిగే ధర్నా ను జయప్రదంచేయండి- సీఐటీయూ.

తొలి సమయం, ఇల్లందుఅక్టో బర్, 16.స్థానిక ఏలూరి భవన్ లో షేక్ ఫాతిమా అధ్యక్షతన జరిగిన సిఐ టీయు మండల కమిటీ సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి,అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఈసం వెంకటమ్మ లు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్కీమ్ వర్కర్ల తో వెట్టిచాకిరి చేయిస్తున్నాయని అంగన్వాడీ లో పీ ఎం శ్రీ పథకాన్ని అంగన్వాడీ కేంద్రాలలోనే కొనసాగించాలనీ, గత ఆరు నెలలుగా రావలసిన వేతనాలు పెండింగ్ బిల్లుల మధ్యాహ్న భోజన పథకం కార్మికుల ఇవ్వవలసి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడం లేదని అక్టోబర్ 17న రాష్ట్ర వ్యాపితంగా మండల విద్యా శాఖ కార్యాలయాల వద్ద ధర్నాలు చేయాలని పిలుపునిచ్చారు., ఆశా వర్కర్లకు పనిభారం పెంచారని దానికి తగ్గ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ల లో పనిచేస్తున్న డైలివేజ్ ఔట్ సోర్సింగ్ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్ సాధన కోసం గత 35రోజులుగా నిరవదిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించు కోవడం లేదని వాపోయారు. బిల్డింగ్ ర్కర్స్ కు చెందిన వెల్ఫేర్ బోర్డు నిధులు ప్రభుత్వం వాడుకుంటున్నాదని, వెల్ఫేర్ బోర్డు లో ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు కేటాయించవద్దని బిల్డింగ్ వర్కర్స్ కు హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. వెరసి జనాభా లో సగం కన్నా ఎక్కువ మంది ఉన్న శ్రామిక వర్గాలకు ప్రభుత్వాలు మోసం



చేస్తూ వారి శ్రమను దోచుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం లోకి రాక ముందు స్కీమ్ వర్కర్ల కు 18వేల వేతనాలు పెంచుతామని మాట ఇచ్చి ఇప్పటివరకు నోరు మెదపడం లేదని అన్నారు. ఈ సందర్భంగా తాళ్లూరి కృష్ణ, మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ జిల్లా కార్యదర్శి సుల్తానా రేపటి ఎం ఈ ఓ ఆఫీసు ముందు జరిగే ధర్నా ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జీ ఉమాదేవి, ఎలకపల్లి ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 1962 అంబులెన్స్ ఉద్యోగుల వేతన వెతలు

## నాలుగు నెలలుగా జీతాల్లేక ఉద్యోగుల అష్టకష్టాలు

## తక్షణమే జీతాలు చెల్లించాలని డిమాండ్

తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 16.మూగజీవాలకు సంచార పశు వైద్యశాల ద్వారా సేవలందిస్తున్న 1962 అంబులెన్స్ ఉద్యోగుల కష్టాలు వర్ణనాతీతం. గత నాలుగు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఇల్లందు మండలంలో పనిచేస్తున్న సిబ్బంది వేతనాలు అందకపోవడంతో అష్టకష్టాలు పడుతూ ఇల్లు వెల్లధీయడానికి అప్పులు చేస్తూ నానాకష్టాలు అనుభవిస్తున్నారు. చాలీచాలని వేతనంతో పనిచేస్తున్నప్పటికీ జీతాలు మాత్రం నెలలకొద్దీ ప్రభుత్వం వేయకపోవడంతో పశు సంచార అంబులెన్స్ ఉద్యోగులు, సిబ్బంది తీవ్రనిరాశ నిస్పృహల్లో ఉన్నారు. ఇంట్లో నిత్యావసర వస్తువులకు పైకం లేక వడ్డీలకు తెచ్చి కాలం వెళ్లదీస్తున్నారు. పాడిసంపద పరిరక్షణ కోసం 2017లో ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం సంచార



పశువైద్య సేవలను 1962 అంబులెన్సుల ద్వారా చేపట్టింది. వీటిల్లో పనిచేసేందుకు ఒక పశువైద్య నిపుణుడు, ఒక పారవేట్, కెప్టన్, హెల్పర్లను ఉద్యోగులుగా నియమించింది. పశు వైద్యులకు రూ.35వేలు, ప్యారవేట్ కు రూ.14,500, క్యాప్టన్ రూ.9800, హెల్పర్ కు రూ.8500 చొప్పున ప్రతినెల జీవీకే సంస్థ ద్వారా వేతనాలను సిబ్బందికి అందజేస్తూ వస్తున్నారు. వీరంతా 1962 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ రాగానే గ్రామాల్లో పర్యటిస్తూ మూగజీవాలకు వైద్య సేవలందిస్తున్నారు. పశువులకు సకాలంలో వైద్యసేవలు అందుతుండటంతో పశువుల మరణాలు తగ్గి రైతులు, పశు యజమానులకు మేలు చేకూరుతోంది.
వేతనాల కోసం ఉద్యోగుల ఎదురుచూపులుతెలంగాణ రాష్ట్రప్రభుత్వం పశుసంవర్ధక శాఖకు సరిపడా నిధులు కేటాయించకపోవడంతో ఇల్లందుతో పాటు భద్రాద్రి జిల్లావ్యాప్తంగా 1962 అంబులెన్సులలో పనిచేస్తున్న ఉద్యోగులు వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ముగజీవాల కోసం నిరంతర శ్రమిస్తున్నామని కానీ తమకు మాత్రం జీతాలు రాక కుటుంబపోషణ భారంగా మారిందని ఇల్లందు మండలంలో పనిచేస్తున్న ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ వేతన సమస్యపై రాష్ట్రప్రభుత్వం తక్షణమే స్పందించి నెలనెల క్రమం తప్పకుండా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ వేతనాల విషయంలో స్థానిక ఎమ్మెల్యే కనకయ్య, విపక్షనాయకులు సైతం చొరవ చూపి తమ సమస్యలకు పరిష్కారం చూపాలని ఇల్లందు మండల సంచార పశువైద్య 1962 అంబులెన్స్ ఉద్యోగులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు ఇకనైనా స్పందించి 1962 ఉద్యోగుల వేతన వెతలు తీరేలా కృషి చేస్తారో లేదో చూడాలి.

# 42 శాతం బిసి రిజర్వేషన్ కోసం ఈనెల 18న జరిగే రాష్ట్ర బంద్

## సిపిఐ (ఎం ఎల్ )న్యూ డెమోక్రసీ పార్టీ ప్రజాసంఘాల మద్దతు.

## రాష్ట్ర కమిటీ సభ్యులు. మండల వెంకన్న

తొలి సమయం తొర్రూరు అక్టోబర్ 16
తొర్రూరు డివిజన్ కేంద్రంలోని న్యూ డెమోక్రసీ కార్యాలయంలో కామ్రేడ్ ఊడుగుల లింగన్న అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ మండల వెంకన్న మాట్లాడుతూ.బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల ఐక్యకారచరణ సమితి (జేఏసీ) ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు సిపి ఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ, మరియు ప్రజా సంఘాల మద్దతు ఉంటుందని ప్రకటిస్తున్నాము. అని అన్నారు.




బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 9 ని హైకోర్టు కొట్టివేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని బిసి జేఏసీ రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో ఈ రిజర్వేషన్లను చేర్చడం ద్వారా దీన్ని సహకారం చేయాలనే డిమాండ్ తో ఈనెల 18న రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చింది. న్యాయసమ్మతమైన ఈ బంద్ పిలుపుకు రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కుల సంఘాలు, అన్ని పాల్గొని బందును విజయవంతం చేయాలని మా పార్టీ ప్రజా సంఘాలు కోరుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈ న్యాయపరమైన డిమాండ్ ని రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ లో చేర్చి రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని మేము డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన ఇటు రాష్ట్ర గవర్నర్ కానీ, అటు కేంద్ర ప్రభుత్వం గానీ పట్టించుకోకపోవడం వల్ల నోటికాడి ముద్దను లాగేసుకున్నట్లుగా బీసీ ప్రజానీకం నేడు భావిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు సంస్థలు బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం సాగే రాష్ట్ర బంద్ లో పాల్గొని సంపూర్ణంగా మద్దతు ఇవ్వాలని మా పార్టీ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న , చివరి యాకన్న, ఉడుగుల పెద్ద లింగన్న, తండ సురేష్, లింగన్న ,నక్క యాకన్న, గద్దల లింగన్న, సంపత్, వల్లపు సాయిలు, జక్కుల యాక సాయిలు, దొనకల్ ఎల్లయ్య, ఎస్ కే సాజన్, దొనికె ఉపేంద్ర, యాసారపు యాకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కన్నతల్లిని ఉన్న ఊరును చదువుకున్న బడిని కాపాడుకుందాం.

## వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీంద్ర.

తొలిసమయం:ఇనుగుర్తి, అక్టోబర్ 16:
ఉన్న ఊరిని, చదువుకున్న బడిని ఏనాడు మరవకూడదని, నిరుపేద విద్యార్థులు చదువు కుంటున్న ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులను మెరుగు పర్చుకోవడానికి గ్రామ పౌరులుగా మనమే నడుం బిగించి, మన బడిని కాపాడుకోవాల్సిన భాధ్యత మనపైనే ఉందని వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీంద్ర అన్నారు. గురువారం నాడు స్తానిక ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన "గ్రామస్థులు, తల్లితండ్రుల సమావేశం" నకు వారి ముఖ్య అతిథిగా హాజరై సమావేశంలో మాట్లాడారు. వారు మాట్లాడుతూ.. ప్రతీ తల్లితండ్రి వారి పిల్లల చదువుపై శ్రద్ధ వహించాలని, పిల్లల చదువు, తీరు తెన్నులపై శ్రద్ధ పెట్టకపోవడం వల్లనే వారు అసాంఘీక శక్తులుగా, మాదక ద్రవ్యాలు, ఇతర చెడు అలవాట్లకు బానిసలుగా మారుతున్నారన్నారు. కావున ప్రతీ తల్లి తండ్రీ వారి పిల్లల చదువుపై కొంత సమయం కేటాయించి, బడికి వచ్చి ఉపాధ్యాయులతో చర్చించి విద్యార్థుల ప్రగతిపై శ్రద్ధ వహించాలన్నారు.
మన ఇనుగుర్తి సర్కారు బడికి ఎంతో చరిత్ర కల్గి ఉన్నదని, ఇక్కడ చదువుకున్నవారు ఎందరో అత్యున్నత స్థానాల్లో ఉన్నారని, అలాంటి చరత్ర కల్గిన బడిని మనం విచ్ఛిన్నం కాకుండా చూసే బాద్యత గ్రామ పౌరులుగా అందరికీ ఉందన్నారు. పూర్వ విద్యార్థులు, గ్రామంలో ఉన్న పెద్దలు, శ్రేయోభిలాషులు రాజకీయాలు, కులాలకు అతీతంగా ఒక మంచి సదుద్దేశంతో ముందుకు వస్తే ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల్లో అవసరమయ్యే మౌళిక వసతులను మెరుగుపర్చుకోవచ్చునని తెలిపారు. గ్రామ విద్యాభివృద్ధి కమిటీ ద్వారా కార్పస్ ఫండ్ ని ఏర్పాటు చేసుకుని, ఒకటి నుండి 10వ తరగతి వరకు ప్రతీ తరగతి కన్వీనర్లు మరియు సభ్యుల ఆమోదంతో విరాళాల ద్వారా సేకరించిన నగదును ఖర్చు చేయవచ్చని తెలిపారు.



అనంతరం.. "ఇనుగుర్తి గ్రామ విద్యాభివృద్ధి కమిటీ" ని ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షులు గా దార్ల రాంమూర్తి, సెక్రటరీ జనరల్ గా హైస్కూల్ హెచ్ ఎం రూపారాణి, కమిటీ గౌరవ సలహాదారులుగా వద్దిరాజు దేవేందర్, గంజి శ్రీనివాస్ రెడ్డి, గంజి కళావతి-రాంరెడ్డి ఫౌండేషన్ నిర్వాహకులు, ఎన్ఆర్ఐ గంజి జితేందర్ రెడ్డి, కో కన్వీనర్లుగా ప్రైమరీ స్కూల్ హెచ్ ఎం బి.వీరన్న, గంజి రాజేందర్ రెడ్డి లని ఎన్నుకున్నారు.
తరగతుల వారిగా దత్తత తీసుకోవడానికి ముందుకు వచ్చిన వారిలో తరగతుల కన్వీనర్లు బొబ్బిలి మహేందర్ రెడ్డి, తమ్మడపల్లి కుమార్, పింగిళి శ్రీనివాస్, గుజ్జునూరి బాబురావు, ఆవుల యాకన్న, సొప్పరి రవి, గంజి శోభారాణి , దార్ల భాస్కర్ లను ఎంపిక చేసి, గ్రామ అభివృద్ధి కోసం కట్టుపడి ఉండేలా ప్రతిజ్ఞ చేయించారు.
గ్రామస్తులందరూ ఐక్యంగా కదిలితేనే బడి బాగు పడుతుంది
- సర్కారు బడిలో మౌళిక వసతులను మెరుగుపర్చుకుందాం
- చదువుకున్న బడి రుణం తీర్చుకుందాం
- తల్లితండ్రులు వారి పిల్లల చదువుపై శ్రద్ధ వహించాలి
- గ్రామస్తులు, తల్లితండ్రుల సమావేశంలో వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీంద్ర
- ఇనుగుర్తి ప్రాథమిక, ఉన్నత పాఠశాలల అభివృద్ధి కి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన గ్రామస్తులు
- పాఠశాల అభివృద్ధి కోసం "గ్రామ విద్యాభివృద్ధి కమిటీ" ఏర్పాటు
- ఒకటవ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రతీ తరగతిని దత్తత తీసుకోడానికి ముందుకు వచ్చిన గ్రామస్తులు

కార్యక్రమంలో గ్రామస్తులు కేసముద్రం పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, విద్యాపురం నాగేశ్వర్ రావు, గంజి బుచ్చిరెడ్డి, చిన్నాల కట్టయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొట్టం రాము, పప్పుల వెంకన్న, వల్లంల మురళి, గుజ్జునూరి వెంకన్న, కంచనపల్లి వెంకన్న, బోల్ల కొమురయ్య, పప్పుల వెంకన్న, వర్ధ్దాలు అశోక్, పొన్నం కవిత, దత్త్రాత్రి, పద్మ, ప్రశాంత్, సుధీర్, సలీమ్, రాము దాతలు, ఉపాధ్యాయులు, వందేమాతరం ఫౌండేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

